www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -2 బుధవారం 2 ఏప్రిల్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## దుష్ప్రచారంతోనే భూవివాదం

వాటిపై పూర్తి చట్టబద్ధమైన హక్కులు మాకే

అక్కడ అభివృద్ధితో పెద్దఎత్తున ఉద్యోగ కల్పన

- 400 ఎకరాలపై సుదీర్ఘ చర్చలో ప్రభుత్వం స్పష్టీకరణ
- మంత్రులు, పర్యావరణవేత్తలతో ముఖ్యమంత్రి సమీక్ష
- అడవి అనగల అర్హతలన్నీ ఆ భూములకున్నాయి
- యథాతథంగా ఉంచాలి: హెచ్‌సీయూ, పర్యావరణవేత్తలు
- యూనివర్సిటీ ఇంచు భూమినీ ప్రభుత్వం గుంజుకోలేదు
- కొంతమంది కోసం రాష్ట్ర సంపదను తాకట్టు పెట్టం: భట్టి
- బీఆర్ఎస్ హయాంలో ఆ భూములపై కుట్ర: పొంగులేటి
- వర్సిటీ భూములకు టైటిల్ డీడ్ యోచన: శ్రీధర్‌బాబు



హైదరాబాద్, ఏప్రిల్ 1(ప్రజావినికిడి:
కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై ప్రతిపక్షాలు, విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కోదండరామ్, ప్రొఫెసర్ హరగోపాల్, పర్యావరణవేత్త నర్సింహారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అధికారులు తదితరులు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాదానికి కారణమైన భూమిపై కూలంకషంగా చర్చ జరిగింది. అటు ప్రభుత్వం, ఇటు హెచ్‌సీయూ అధికారులు భూమికి సంబంధించి తమ వద్ద ఉన్న రికార్డులు, పత్రాల ఆధారంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆ భూమిపై పూర్తి హక్కులు తమకే ఉన్నాయని ప్రభుత్వం వాదనలు వినిపించింది. అక్కడ అభివృద్ధి పనులు చేపడితే ఉద్యోగ కల్పనకు పెద్దఎత్తున అవకాశాలు ఉంటాయని స్పష్టం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

## 2026 నాటికి నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

### నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య ఆరుకు చేరిక

### హోంమంత్రి అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1(ప్రజావినికిడి:
2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా నిర్మూలిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గినట్లు వెల్లడించారు. నక్సల్ రహిత భారత్‌ను నిర్మించే దిశగా మనం మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా వరుస ఎన్‌కౌంటర్‌లు చోటు- చేసుకుంటున్న విషయం తెలిసిందే. మిగతాది 2లో...



## నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు

- సాధారణ మెజార్టీతో గట్టెక్కే చాన్స్ బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్
- పార్లమెంట్‌కు హాజరు కావాలని ఎన్‌డిఎ ఎంపిలకు ఆదేశం




న్యూఢిల్లీ, ఏప్రిల్ 1(ప్రజావినికిడి:
దేశ వ్యాప్తంగా చర్చంతా వక్ఫ్ బిల్లుపై జరుగుతున్న వేళ బుధవారం పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. ఎన్‌డిఎకు ఉన్న బలం దృష్ట్యా ఈ బిల్లు ఆమోదం పొందుతుందని అంచనా వేస్తున్నారు. బిల్లు రానున్న క్రమంలో ఎన్‌డిఎ ఎంపిలంతా తప్పకుండా పార్లమెంట్‌కు హాజరు కావాలని ఆదేశాలు వెళ్లాయి. మిగతాది 2లో...

## సన్నబియ్యం పంపిణీలో తేడా రాకుండా చూడాలి

### కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి



హైదరాబాద్,: సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించేందుకు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని,

## కాంగ్రెస్ పాలన వింతగా ఉంది

- రజతోత్సవ సభకు జనం ఆతృతతో ఎదురు చూస్తున్నారన్న కేసీఆర్
- బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తారని వ్యాఖ్య
- ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమి పూజ చేయనున్నట్లు వెల్లడి



హైదరాబాద్, ఏప్రిల్ 1(ప్రజావినికిడి:
కాంగ్రెస్ పాలన విచిత్రంగా ఉందని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర రావు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం ప్రజలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు.

## ఏప్రిల్ నెలాఖరు నాటికి బిజెపి కొత్త జాతీయ అధ్యక్షుడు

ఏప్రిల్ 1(ప్రజావినికిడి:
ఏప్రిల్ నెలాఖరు లోగానే భారతీయజనతా పార్టీ కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకొనే అవకాశం ఉంది. 13 రాష్ట్రాలలో సంస్థాగత ఎన్నికలు పూర్తయిన తర్వాత 13 రాష్ట్రాలకు కొత్త అధ్యక్షుల పేర్లను పార్టీ ప్రకటిస్తుందని బీజేపీ వర్గాలవారు తెలిపారు.



## ఢిల్లీ చేరుకున్న చిలీ అధ్యక్షుడు

### ప్రధాని మోడీతో భేటీ

న్యూఢిల్లీ,, ఏప్రిల్ 1(ప్రజావినికిడి:
చిలీ అధ్యక్షుడు గాబ్రియేట్ బోరిక్ ఫాంట్ భారత్ పర్యటనలో భాగంగా ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భారత ప్రధాని మోడీని ఆయన కలిశారు. ఇరు దేశాల నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు.కాగా, భారత్ పర్యటనలో భాగంగా ఫాంట్ ఢిల్లీలోని మహాత్మాగాంధీ రాజ్‌ఘాట్‌కు చేరుకుని గాంధీజీకి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా 'చిలీ మంత్రులు, పార్లమెంటు-సభ్యుల బృందం ఢిల్లీలోని మహాత్మాగాంధీ గౌరవార్థం నిర్మించిన రాజ్‌ఘాట్ వద్ద చేరుకుని ఆయనకు నివాళులర్పించాము. భారతదేశం ఆయన వారసత్వాన్ని గుర్తుచేస్తుంది. ఈ సందర్భంగా మేము ఉమ్మడి ఆసక్తులను పంచుకోవడమే కాదు.. మా ప్రజల భవిష్యత్తు కోసం గొప్ప అవకాశాలనే కాదు.. ప్రాథమిక విలువలను పంచుకున్నాము' అని ఫాంట్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.



## ఆక్రమణను అడ్డుకోండి

### కేంద్ర మంత్రులకు బీజేపీ ఎంపీల వినతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1(ప్రజావినికిడి:
హెచ్‌సీయూ భూముల ఆక్రమణలను అడ్డుకోవాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌కు బీజేపీ తెలంగాణ ఎంపీలు విజ్ఞప్తి చేశారు. 700 రకాల ఔషధ మొక్కలు, 220 రకాల పక్షులు, ఇతర జీవరాశులను కలిగి ఉన్న కంచ గచ్చిబౌలి భూములు హైదరాబాద్ పర్యావరణ సమతుల్యతకు ఎంతో అవసరమని కేంద్ర మంత్రులకు వివరించారు. ఆ భూములను రక్షించాలని కోరారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఆధ్వర్యంలో ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, డీకే అరుణ, రఘునందన్ రావు, గోడం నగేశ్ కేంద్ర విద్య, పర్యావరణ మంత్రులతో భేటీ అయ్యారు. హెచ్‌సీయూ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి.. రూ.వేల కోట్లు దండుకోవాలని సర్కారు చూస్తోందని భూపేంద్ర యాదవ్, ధర్మేంద్ర ప్రధాన్‌కు ఎంపీలు వివరించారు. కాగా, కంచ గచ్చిబౌలి భూములపై తక్షణమే నివేదిక పంపాలని కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రి భూపేంద్ర యాదవ్ సంబంధిత శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. నివేదిక అందిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీలకు హామీ ఇచ్చారు.



## ప్రజలను హింసించే పాలన



- మూసీలో, హైడ్రాలో మూటల వేట
- హెచ్‌సియులో కాసుల వేట
- ప్రజాపాలకుడివా?రియల్ ఎస్టేట్‌బ్రోకర్‌వా?
- ఇది అప్రకటితఎమర్జెన్సీ అమలులో ఉన్నఇందిరమ్మ రాజ్యం
- హెచ్‌సియుభూముల వ్యవహారంపై ముఖమంత్రిరేవంత్‌రెడ్డి మీద విరుచుకుపడిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

## 2026 నాటికి నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ కాల్పుల్లో అనేక మంది మావోలు హతమవుతున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతపై అమిత్ షా తాజాగా స్పందించారు. దేశంలో నక్సలిజాన్ని అంతం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కఠినమైన విధానాన్ని అవలంభిస్తున్నట్లు చెప్పారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారని.. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. భారత్‌లో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గాయి. తద్వారా కొత్త మైలురాయిని సాధించాం. మోదీ ప్రభుత్వం నక్సలిజం పట్ల కఠినమైన విధానాన్ని అవలంబిస్తోంది. మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి కృషి చేస్తున్నాము. 2026 మార్చినాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తాం' అని అమిత్ షా వ్యాఖ్యానించారు. హోంమంత్రిత్వ శాఖ రూపొందించిన నివేదికల ప్రకారం.. దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉన్నాయి. అధికారిక రికార్డుల ప్రకారం..2015లో ఇవి 35 ఉండగా..2018 నాటికి 30కి తగ్గాయి. 2021నాటికి 25కు వచ్చాయి. తాజాగా వాటి సంఖ్య 6కు చేరింది. మరోవైపు రాష్ట్రంలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించేందుకు అమిత్ షా ఈనెల 4, 5 తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించ నున్నారు. ఈ సందర్భంగా ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కార్యకలాపాలను సమీక్షించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అనంతరం షా ఏప్రిల్ 7, 8 తేదీల్లో జమ్ముకశ్మీర్‌లో కూడా పర్యటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## కాంగ్రెస్ పాలన వింతగా ఉంది



(మొదటి పేజి తరువాయి) రేపు మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమి పూజ చేయనున్నట్లు ఆయన తెలిపారు.సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లు మిగిలాయని ఆయన అన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## జర్మన్ యువతిపై అత్యాచారం

### పోలీసుల అదుపులో నిందితుడు అస్లాం

హైదరాబాద్, **ఏప్రిల్ 1ప్రజావినికిడి:**:హైదరాబాద్ నగరంలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జర్మన్ యువతిపై అత్యాచారయత్నం చేసిన అస్లాం అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. మార్చి మొదటి వారంలో హైదరాబాద్ వచ్చి, నగరాన్ని సందర్శిస్తున్న జర్మన్ యువతి, యువకుడు ఇద్దరూ స్నేహితుల వద్ద ఉండి అక్కడి ప్రదేశాలను చూస్తూ తిరుగుతున్నారు. అయితే.. సోమవారం మార్కెట్ చూసేందుకు జర్మన్ యువతి, యువకుడు బయటకు వచ్చారు. మీర్‌పేట్ సమీపంలో జర్మన్ యువతి, యువకుడిని అస్లాం, అతడి స్నేహితులు చూశారు. నగరాన్ని చూపిస్తానని నమ్మించి జర్మన్ యువతి, యువకుడిని కారులో ఎక్కించుకున్నారు. జర్మన్ యువతి, యువకుడిని సెల్ఫ్‌డ్రైవ్ కారులో పలు ప్రాంతాల్లో తిప్పిన అస్లాం... రాత్రి 7.30 గంటల ప్రాంతంలో ఎయిర్‌పోర్టు రోడ్డువైపు కారును మళ్లించాడు. ఈ క్రమంలోనే ఫొటోలు దిగేందుకు కారు నుంచి అస్లాం స్నేహితులు, జర్మన్ యువకుడు దిగారు. కారు యూటర్న్ చేసుకొద్దామని జర్మన్ యువతిని కారులో తీసుకెళ్లిన అస్లాం... కారును నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకెళ్లి యువతిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. దీంతో నిందితుడి నుంచి తప్పించుకున్న బాధిత యువతి... తన స్నేహితుడితో కలిసి ఫహాడీషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. జర్మన్ యువతి ఫిర్యాదు మేరకు అస్లాంను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు.

### సన్నబియ్యం పంపిణీలో
## తేడా రాకుండా చూడాలి

(మొదటి పేజి తరువాయి)

అందుకు తగిన విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఉగాది రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఇప్పటికే యాభై శాతానికి పైగా సన్నబియ్యం చౌక ధరల దుకాణాలకు వచ్చాయని, మిగిలిన స్టాక్‌ను రెండు రోజుల్లో పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు. బియ్యం నాణ్యత, పరిమాణానికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు.

## ఏప్రిల్ నెలాఖరు నాటికి బిజెపి కొత్త జాతీయ అధ్యక్షుడు

(మొదటి పేజి తరువాయి)



పార్లమెంటు ప్రస్తుత సమావేశాలు ఈ నెల 4వ తేదీతో ముగుసిన వెంటనే అధికార బీజేపీ కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఇప్పటికే రాష్ట్రాలలో బీజేపీ సంస్థాగత ఎన్నికల కార్యక్రమం మొదలైంది. మార్చి 15 నాటికే ఈ ఎన్నికల ప్రక్రియపూర్తవుతుందని భావించినా, పార్లమెంటు సమావేశాల కారణంగా మరి కాస్త ఆలస్యం అయింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపిక దాదాపు పది నెలలుగా పెండింగ్ లో ఉన్న విషయం తెలిసిందే.13 రాష్ట్రాలలో బిజేపీ సంస్థాగత ఎన్నికలు పూర్తయిన వెంటనే కొత్త అధ్యక్షులను ప్రకటిస్తారు. వచ్చే వారం లోనే ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల బిజేపీ అధ్యక్షుల పేర్లు ప్రకటిస్తారు. మొత్తం 19 రాష్ట్రాల పార్టీ అధ్యక్షుల పేర్లుప్రకటించిన తర్వాత జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ మొదలవుతుంది. 2019నుంచి బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా జేపి నడ్డా ఉన్నారు. 2020 జనవరిలో బీజేపీ జాతీయ అధ్యక్షుడుగా నడ్డా ఏకగ్రీవంగా ఎన్నికై, అమిత్ షా నుంచి బాధ్యతలు చేపట్టారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఆయన పదవీ కాలాన్ని 2024 జూన్ వరకూ పొడిగించారు. నడ్డా కొత్త ప్రభుత్వంలో మంత్రి పదవి చేపట్టిన తర్వాత , కొత్త అధ్యక్షుడి ఎన్నిక అనివార్యం అయింది. కొత్త అధ్యక్ష అభ్యర్థి కి ఆర్‌ఎస్‌ఎస్ ఆశీస్సులు తప్పని సరిగా ఉండాల్సి ఉంటుంది.

# నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు

(మొదటి పేజి తరువాయి)

ఓ వర్గం ఈ బిల్లును వ్యతిరేకిస్తుండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇది ఎవరికి వ్యతిరేకం కాదని, అందరికీ సమన్యాయం చేసేందుకే వక్ఫ్ చట్టంలో మార్పులు తీసుకొస్తున్నామని చెబుతోంది. ఇప్పటికే గత ఏడాది ఈ బిల్లును లోక్‌సభ ముందుకు కేంద్రప్రభుత్వం తీసుకొచ్చింది. దీనిపై సమగ్రంగా చర్చ జరగాలని మిగతా రాజకీయ పార్టీలు కోరడంతో చివరకు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును లోక్‌సభ నివేదించింది. జేపీసీ వివిధ పార్టీలతో చర్చల అనంతరం
నివేదికను ప్రభుత్వానికి సమర్పించగా ఏప్రియల్ 2వ తేదీన కేంద్రం మరోసారి లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లును ఆమోదం కోసం ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లును ఆమోదింపచేసుకోవడం ప్రభుత్వానికి సవాలుగా మారింది. ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ చట్టంలో సవరణలను ఆమోదింపజేసుకోవడం కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ తీవ్ర కృషి చేస్తోంది. బుధవారం బిల్లు పార్లమెంట్ ముందుకు రాబోతున్న క్రమంలో ప్రభుత్వం దీనిని పాస్ చేయించుకునేందుకు సిద్దంగా ఉంది. కేంద్రప్రభుత్వం 2024లో వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లును ప్రవేశపెట్టగా ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నేపథ్యంలో జేపీసీకి పంపేందుకు ప్రభుత్వం ఓకే చెప్పింది. దీంతో బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీ ముందుకు ఈ బిల్లును పంపగా.. వివిధ పార్టీలు, మత సంస్థలు, ప్రముఖ వ్యక్తులతో సుదీర్ఘ చర్చల తర్వాత వక్ఫ్ బిల్లు ముసాయిదాను జేపీసీ రూపొందించింది. వక్ఫ్ బిల్లుపై చర్చల సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్న సందర్భాలు చూశాం. ఈ పరిస్థితుల్లో వక్ఫ్ బిల్లును పార్లమెంట్ ఆమోదం పొందుతుందా అనే ఉత్కంఠ నెలకొంది. లోక్‌సభలో ప్రస్తుతం ఎన్నికైన సభ్యుల సంఖ్య 543 కాగా వీరిలో స్పీకర్‌ను మినహాయిస్తే ఓటింగ్‌లో పాల్గొనేవారి సంఖ్య 542. వీరిలో బీజేపీ సంఖ్యా బలం 240, మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయే ఎంపీల సంఖ్య 294. లోక్‌సభలో ఏదైనా బిల్లు ఆమోదించాలంటే 272 మంది సభ్యుల సాధారణ మెజార్టీ అవసరం కావడంతో లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడం పెద్ద కష్టమేమీ కాదు. ప్రతిపక్షాల విషయానికొస్తే కాంగ్రెస్‌కు గరిష్టంగా 99 మంది ఎంపీలు ఉండగా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కలిపి వారి బలం 233. ఎన్డీయే, ఇండియా కూటమిలో భాగస్వామ్యం కాని కొందరు ఎంపీలున్నారు. వీరు ఎవరికి మద్దతు ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. అదే రాజ్యసభలో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ప్రస్తుతం ఎగువసభలో సంఖ్యాబలం 236 వీరిలో బీజేపీకి చెందిన రాజ్యసభ సభ్యులు 98 మంది. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో కలిపితే వీరి సంఖ్య 115. ఆరుగురు నామినేటెడ్ సభ్యులను కలుపుకుంటే ఎన్డీయే బలం 121 అవుతుంది. రాజ్యసభలో ఈ బిల్లును ఆమోదించాలంటే 119 మంది సభ్యులు అవసరం. ఈ పరిస్థితుల్లో సాధారణ మెజార్టీతో పోల్చుకుంటే ఇద్దరు సభ్యుల బలం ఎక్కువుగా ఉంది. విపక్షాలకు సంబంధించి కాంగ్రెస్ నుంచి 27మంది రాజ్యసభ సభ్యులు ఉండగా ఇండియా కూటమి నుంచి 85 మంది ఉన్నారు. మరోవైపు వైసీపీ నుంచి ప్రస్తుతం ఏడుగురు రాజ్యసభ సభ్యులు ఉండగా, బీజేడీ నుంచి మరో ఏడుగురు, అన్నాడీఎంకే నుంచి నలుగురు సభ్యులు ఉన్నారు. ఏ కూటమిలో భాగస్వాం÷-మ్య కాని మరో ముగ్గురు సభ్యులు ఉన్నారు. వీరంతా వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా ఓటు- వేస్తారా.. వ్యతిరేకంగా ఓటు- వేస్తారా అనేది చూడాల్సి ఉంది. వక్ఫ్ బిల్లుపై చర్చా సమయం, పార్టీలకు సంఖ్యాబలం ఆధారంగా సమయం కేటాయింపుపై చర్చించేందుకు స్పీకర్ బీఏసీ సమావేశానికి పిలుపునివ్వగా విపక్షాలు ఈ సమావేశాన్ని బహిష్కరించాయి. వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్ చేసింది.

# ప్రజలను హింసించే పాలన

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్ **ఏప్రిల్ 1ప్రజావినికిడి:**
హైడ్రా, మూసీ పేరు తో ప్రజల ఇండ్లు, హెచ్‌సియులో పక్షుల గూళ్లు.. నో రున్న జనంపైకి బుల్డోజర్, నోరు లేని మూగజీవాల మీదకు బుల్డోజర్ అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. మూసీలో, హైడ్రాలో మూటల వేట- ఆఖరికి హెచ్‌సియులోనూ కాసుల వేట అని వి మర్శించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వ్యవహారంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి, సిఎం రేవంత్‌రెడ్డి వ్యవహార శైలిపై కెటిఆర్ ఎక్స్ వేదికగా తీవ్రంగా స్పందించారు. పంటలు ఎండుతున్నాయి నీ ళ్లు లేవంటూ రైతుల గోస,- అర్ధరాత్రి బుల్డోజర్ దెబ్బ లకు వన్యప్రాణాల హాహాకారాలు, చదువులు చెప్పే చోట విధ్వంసం %-% విలువగల భూములపై వికృత క్రీడ అని మండిపడ్డారు. ప్రజలను పాలించే నాయకుడివా భూములు చెరబట్టే రియల్ ఎస్టేట్ బ్రోకర్‌వా..? అంటూ సిఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు.
అప్పుడు ఫుట్‌బాల్‌తో నీకు ఆటవిడుపు.. ఇప్పుడు మూగజీవాల ప్రాణాలతో, భావిభారత భవిష్యత్ విద్యార్థులతో ఆటలా..? అని అడిగారు. ఇది ప్రజాపాలన కాదు%ా%ప్రజలను హింసించే పాలన అని, ఇది అప్రకటిత ఎమర్జెన్సీ అమలులో ఉన్న ఇందిరమ్మ రాజ్యం అని వ్యాఖ్యానించారు. మొదట పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారు, ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని పేర్కొన్నారు. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి నడుపుతున్నది ప్రభుత్వమా లేక బుల్డోజర్ కంపెనీనా%ా% ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధివా లేక రియల్ ఎస్టేట్ ఏజెంట్‌వా..? అని ప్రశ్నించారు. విధ్వంసం ఒక్కటే సిఎం ఎజెండా అని, ఖజానాకు కాసులు నింపుకోవడమే ఆయన లక్ష్యం అని పేర్కొన్నారు. సెలవు దినాల్లో, అర్ధరాత్రి బుల్డోజర్లు ఎందుకు నడుస్తున్నాయి రేవంత్ రెడ్డి..? అని ముఖ్యమంత్రిని నిలదీశారు. కోర్టులు అంటే సిఎంకు ఎందుకు అంత భయం, హెచ్‌సియు భూముల వెనుక ఆయన దాస్తున్న నిజం ఏమిటి..? అని కెటిఆర్ ప్రశ్నించారు.

# దుష్ప్రచారంతోనే భూవివాదం

(మొదటి పేజి తరువాయి)



మరోవైపు, అడవి అనగల అన్ని అర్హతలు ఆ ప్రాంతానికి ఉన్నాయని, ప్రస్తుతం ఉన్నట్లుగానే ఆ స్థలాన్ని ఉండనివ్వాలని హెచ్‌సీయూ అధికారులు, పర్యావరణవేత్తలు ప్రభుత్వానికి సూచించారు. అయితే, భూమిపై పూర్తి హక్కులు తమకే ఉన్నాయనే విషయాన్ని స్పష్టం చేసిన ప్రభుత్వం.. తమ అభీష్టం మేరకే ముందుకు వెళతామన్న విషయమై ఎలాంటి స్పష్టమైన నిర్ణయం వెలువర్చలేదు. అన్ని అంశాల్ని పరిగణనలోకి తీసుకుని తదుపరి అడుగు వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత రెండు రోజులుగా ఈ భూమికి సంబంధించి ఆందోళనలు, ప్రతిపక్షాల విమర్శల నేపథ్యంలో ఈ సమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. సమావేశంలో చర్చించిన అంశాల ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు చేపట్టనుంది.
కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబర్ 25లో ఉన్న 400 ఎకరాల భూమి అన్యాక్రాంతం కాకుండా, ప్రభుత్వం న్యాయపరంగా కొట్లాడి సాధించుకున్నదని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ, ప్రజా విజయమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ఆ భూమిని పూర్తిగా గాలికొదిలేసిందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో సమీక్ష తర్వాత మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌లతో కలిసి సచివాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించి, భూమికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. "హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి సంబంధించి ఇంచు భూమిని కూడా మా ప్రభుత్వం గుంజుకోలేదు. కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబర్ 25లో ఉన్న 400 ఎకరాలు యూనివర్సిటీకి సంబంధించినది కాదు. ఈ భూమిని ప్రభుత్వం లాక్కుని ప్లాట్లు చేసి, విక్రయించుకుంటోందంటూ ప్రచారం జరుగుతోంది. ఈ భూమి మాదేనని హెచ్‌సీయూ భావిస్తోంది. కానీ, 2004 జనవరి 31న అప్పటి టీడీపీ ప్రభుత్వం ఈ భూమిని బిల్లీరావు ప్రాతినిధ్యం వహించిన ఐఎంజీ ఫ్లోరిడాకు చెందిన ఐఎంజీ భారత్ అనే క్రీడా నిర్వహణ సంస్థకు కేటాయించింది. దానికి బదులుగా గోపనపల్లిలోని సర్వే నంబర్లు 36, 37ల్లోని 397 ఎకరాలను యూనివర్సిటీకి బదలాయించింది. దీనిపై అప్పటి వర్సిటీ రిజిస్ట్రార్, శేరిలింగంపల్లి ఎమ్మార్వో సంతకాలు చేశారు. అయితే, ఐఎంజీ భారత్ అక్కడ ఎలాంటి అభివృద్ధి కార్యకలాపాలను ప్రారంభించకపోవడంతో 2006 నవంబరు 21న అప్పటి వైఎసఆర్ ప్రభుత్వం ఆ కేటాయింపును రద్దు చేసింది.
దీనిపై ఐఎంజీ భారత్ హైకోర్టులో సవాల్ చేసింది. ఈ రిట్ పిటిషన్‌పై అప్పటి ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి న్యాయస్థానంలో సీనియర్ అడ్వకేట్లను నియమించి ప్రభుత్వ వాదనలు వినిపించేలా చేశారు. కానీ, అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం దశాబ్దాలుగా పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణలో అధికారంలోకి వచ్చిన గత పాలకులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోని ఈ భూమిని తిరిగి స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేయలేదు. పదేళ్లపాటు అధికారంలో ఉండి కూడా ఆ భూమిని పట్టించుకోకుండా గాలికొదిలేశారు. కోట్లాది రూపాయల విలువైన ఈ భూమి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉంటే.. దానిని తమ చేతుల్లోకి తెచ్చుకోవచ్చన్న కుట్ర చేశారు. అందుకే న్యాయస్థానంలో కొట్లాడలేదు. కానీ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విలువైన భూమిని రాష్ట్ర సంపద, ప్రజల ఆస్తిగా భావించి, స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ సమావేశమై భూమి స్వాధీనానికి న్యాయ పోరాటం చేయాలని యోచించింది. ఆ మేరకు న్యాయవాదులను నియమించి విజయం సాధించింది. ఇది ప్రభుత్వ, ప్రజా విజయం" అని భట్టి విక్రమార్క వివరించారు. విలువైన భూమిని కాపాడినందుకు ప్రభుత్వాన్ని అభినందించాల్సిందిపోయి... ప్రతిపక్షాలు విమర్శించడం విడ్డూరంగా ఉందని తప్పుబట్టారు. లక్షలాదిమంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న తాపత్రయంతో ఈ భూమిని రెవెన్యూ శాఖ నుంచి టీజీఐఐసీకి అప్పగించామని, ఇందులో ఎవరికీ ఎలాంటి వ్యక్తిగత స్వార్థం లేదని స్పష్టం చేశారు. టీజీఐఐసీ తయారు చేసిన డ్రాఫ్ట్ లే అవుట్‌లో ఈ భూమిలోని సహజసిద్ధమైన రాక్ ఫార్మేషన్స్, మష్రూమ్ రాక్‌ను మినహాయించామన్నారు. భూమిని కాపాడి ప్రజలకు ఆస్తిగా ఇవ్వడానికి ప్రజా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని కొన్ని రాజకీయ పార్టీలు, వాటి మీడియా సంస్థలు సోషల్ మీడియా ద్వారా పెద్ద ఎత్తున చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు అర్థం చేసుకుని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కొంతమంది వ్యక్తుల ప్రయోజనాల కోసం రాష్ట్ర సంపదను తాకట్టు పెట్టబోమని, ప్రజల ఆస్తిని వారి చేతుల్లోకి పోనివ్వబోమని చెప్పారు.

### బీజేపీ, బీఆర్ఎసది ఫెవికాల్ బంధం: పొంగులేటి

కంచ గచ్చిబౌలి భూమిపై నాలుగైదు రోజులుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల ఫెవికాల్ బంధాన్ని ప్రజలు గమనిస్తున్నారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎసకు ఈ భూమిని కాపాడాలన్న ఆలోచన రాలేదని విమర్శించారు. భూమిని వారి సంస్థలకు అప్పగించుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఇప్పుడు పర్యావరణం గురించి మాట్లాడుతున్నారని, అప్పట్లో హైరైజ్ భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చినప్పుడు పక్షులు, జంతువుల గురించి ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు. జంతువులు చనిపోయినట్లు తప్పుడు వీడియోలు సృష్టిస్తున్నారని, ఇది నీచాతి నీచమైన ప్రచారమని తప్పుబట్టారు. ఇప్పటి వరకు వర్సిటీలో పక్షులు, జంతువులు చనిపోయినట్లు చిన్న ఘటన కూడా చోటు చేసుకోలేదన్నారు. వర్సిటీకి ఎంత భూమి ఉంటే... అంత భూమికి టైటిల్ డీడ్ ఇవ్వాలని తమ ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు.

### వర్సిటీ భూమిలో ఇంచు కూడా తీసుకోలేదు: శ్రీధర్‌బాబు

కంచ గచ్చిబౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తమ స్వార్థ రాజకీయాల కోసం అందరినీ తప్పుదోవ పట్టిస్తున్నాయని మంత్రి శ్రీధర్‌బాబు మండిపడ్డారు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకునేలా రాజకీయాలు చేయడం మంచిది కాదని హితవు పలికారు. వర్సిటీకి చెందిన ఇంచు భూమిని కూడా ప్రభుత్వం కబ్జా చేయలేదన్నారు. ఇప్పటి వరకు ఒక్క ఎకరంపై కూడా వర్సిటీకి చట్టబద్ధ హక్కులు లేవని, ఈ సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు, సిబ్బంది ఎప్పటి నుంచో కోరుతున్నారని తెలిపారు. కానీ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోలేదని, ఇప్పుడేమో పని గట్టుకుని తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు. వారం రోజుల కిందట వర్సిటీ వీసీ, రిజిస్ట్రార్‌తో తాము ప్రత్యేకంగా సమావేశమయ్యామని, వారి విజ్ఞప్తి మేరకు దాదాపు 1500 ఎకరాల యూనివర్సిటీ భూములపై చట్టబద్ధ హక్కులు కల్పించేందుకు చొరవ తీసుకుంటున్నామని వెల్లడించారు.

# జన్నారం మండలం లో మజ్జిగ పంపిణీ..



ప్రజావినికిడి,(మంచిర్యాల):ఏప్రిల్ 1,
జన్నారం మండల కేంద్రంలో యువ నాయకులు ముదుగు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గత 5 వారలు గా ప్రతి మంగళవారం మజ్జిగ పంపిణీ కొనసాగుతుంది.వేసవి కాలంలో ప్రతి మంగళవారం వార సంతకు వచ్చే ప్రజల దాహర్తి ని తీర్చేందుకు స్వచ్ఛందంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నాట్లు ముదుగు ప్రవీణ్ తెలిపారు.ఈ కార్యక్రమం లో పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్,సామాజిక కార్యకర్త కొత్త శ్రీనివాస్ గుప్తా,యువజన సంఘం నాయకులు కుమార్,గంగన్న యాదవ్,ప్రశాంత్, విజయ్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని డబల్ బెడ్ రూమ్ దగ్గర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,సీనియర్ నాయకులు జగదీష్ యాదవ్,జక్కిడి రఘువీర్ రెడ్డి పౌరసరఫరాలఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు..

**పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట..**

**షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్"**

**షాద్ నగర్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సన్న బియ్యం పంపిణీ..**

**ఫరూక్ నగర్, కొత్తూరు,కొందుర్గు, కేశంపేట,చౌదరి గూడెం,నందిగామ, షాద్ నగర్ టౌన్ లలో "సన్న బియ్యం" పంపిణీ..**

**నియోజకవర్గ వ్యాప్తంగా అట్టహాసంగా సన్న బియ్యం పంపిణీ..**

**ఆటపాటలతో ఆకట్టుకున్న మహిళలు..**

**ఎమ్మెల్యే శంకర్ కు ఘన స్వాగతం పలికిన మహిళలు..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందనీ దారిద్య్ర రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేసి దేశంలో ఎక్కడా లేనివిధంగా చరితను సృష్టించిందని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం
నియోజకవర్గ వ్యాప్తంగా ఫరూక్ నగర్ (మొగిలి గిద్ద), కొత్తూరు,కొందుర్గు, కేశంపేట,చౌదరి గూడెం,నందిగామ, షాద్ నగర్ టౌన్ లలో "సన్న బియ్యం" పంపిణీ కార్యక్రమాన్ని అట్టహాసంగా చేపట్టారు.సన్న బియ్యం ప్రారంభోత్సవ కార్యక్రమాల సందర్భంగా మహిళలు ఆటపాటలతో అలరించారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఘన స్వాగతాలు పలికారు. ఫరూక్ నగర్, కొత్తూరు,కొందుర్గు, కేశంపేట,చౌదరి గూడెం,నందిగామ, షాద్ నగర్ టౌన్ లలో షాద్ నగర్ ఆర్డీవో ఎన్ఆర్ సరిత,ఆయా మండలాల ఎమ్మార్వోలు చౌక ధర దుకాణాల సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలకు హాజరయ్యారు. నియోజకవర్గంలో మంగళవారం ఎమ్మెల్యే శంకర్ సుడిగాలి పర్యటన ద్వారా ఆయా ప్రాంతాల్లో పేద ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. మొగలిగిద్ద గ్రామంలో ఓ మహిళ ప్రభుత్వ తీరును ప్రశంసిస్తూ పాడిన



పాట అందరిని ఆకట్టుకుంది.

### దేశంలో ఎక్కడాలేని విధంగా..

రెండు రోజుల కిందట హుజూర్‌నగర్ వేదికగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభమైన సన్న బియ్యం పంపిణీ ఇప్పుడు నియోజకవర్గంలో కూడా ప్రారంభం అయ్యిందని ఎమ్మెల్యే శంకర్ మీడియాతో అన్నారు.ప్రజల నుండి మహిళల నుండి కనివిని ఎరుగని రీతిలో మంచి స్పందన లభిస్తుందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు.రాష్ట్ర జనాభాలో 85 శాతం మంది పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ కింద నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ కానుండటం విశేషం అన్నారు.రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకరం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన దక్షుడని అన్నారు. దారిద్య్ర రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్టు శంకర్ పేర్కొన్నారు. ఉగాది,రంజాన్ పండగలను పురస్కరించుకొని ప్రభుత్వం పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషకరమన్నారు.

### అక్రమాలు చేస్తే చర్యలు తప్పవు

చౌక ధరల దుకాణాలకు సన్న బియ్యం చేరవేసిన పౌర సరఫరాల శాఖ, మిగతా వాటికి దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం పంపిణీ చేయనుందనీ గత ప్రభుత్వ హయాంలో దొడ్డు బియ్యం పంపిణీపై ప్రభుత్వం రూ.10,665 కోట్ల ఖర్చు పెట్టినా ఫలితం శూన్యం అని ఆ సంకల్పం నెరవేరడం లేదనీ పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు డీలర్లతో కుమ్మక్కై ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల దొడ్డు బియ్యం దారితప్పి కోళ్ల ఫారాలు,బీర్ల కంపెనీలు,హెూటళ్లు, తోపుడు ఇడ్లీ,దోసెల బండ్లకు చేరుతూ అవినీతి,అక్రమాలకు ఆలవాలం కావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంకురార్పణకు శ్రీకారం చుట్టిందనీ ఎమ్మెల్యే శంకర్ వివరించారు. ప్రస్తుతం ఉన్న గణాంకాల ప్రకారం 2.85 లక్షల మంది లబ్ధిదారులు ఉండగా ఇటీవల ప్రభుత్వం ఇచ్చిన అవకాశంతో రేషన్ కార్డు లేని కుటుంబాలు చేసుకున్న దరఖాస్తుల 30 లక్షల వరకు ఉన్నాయనీ,త్వరలో కొత్త రేషన్ కార్డు చేయాలని నిర్ణయించిన దృష్ట్యా సంఖ్య 3.10 కోట్లకు చేరనుందనీ ఫలితంగా 85 శాతం పేదలకు నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ చేయనున్నామని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు.

# ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఐక్య విద్యార్థి సంఘాల నిరసన..

**హెచ్ సి యు భూముల అమ్మకాలపై ప్రభుత్వం వెనక్కి తగ్గాలి..**

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సి యు) పరిధిలోని 400 ఎకరాల భూమిని ప్రభుత్వం అక్రమంగా విక్రయిస్తోందని ఆరోపిస్తూ,ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ముందు మంగళవారం రోజు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు గ్యార క్రాంతి కుమార్,నరేష్, వంశి వర్ధన్ రెడ్డి, చైతన్య,ఆకాష్ నాయక్,అరుణ్ కుమార్ గౌడ్,వినోద్, వెంకటేష్,ఆకాష్ చవాన్ తదితర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ,"హెచ్ సి యూ కు సంబంధించిన 400



ఎకరాల భూమి విక్రయంపై విద్యార్థులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తుండగా, నిరసనను అణిచివేయడానికి పోలీసులను ప్రయోగించడం తీవ్ర ఆందోళన కలిగించే పరిణామం" అని పేర్కొన్నారు.ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించిన నేతలు, ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేయడం పౌరుల హక్కని స్పష్టం చేశారు. హెచ్‌సియు వద్ద జరిగిన విద్యార్థుల నిరసన సందర్భంగా, పోలీసులతో జరిగిన తోపులాటలో కొందరు విద్యార్థులు స్పృహ తప్పి పడిపోయినట్లు మరియు మహిళా విద్యార్థులను జుట్టు పట్టి లాగిన ఘటనలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "ఇదేనా ప్రజాస్వామ్య పాలన?" అంటూ ప్రభుత్వం వైఖరిని తీవ్రంగా ఖండించారు. "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యూనివర్సిటీల భూములను రక్షిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,ఇప్పుడు అధికారంలోకి రాగానే ఆ హామీలను విస్మరించడం దారుణం" అని నేతలు విమర్శించారు.తక్షణమే 400 ఎకరాల భూమి విక్రయాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉధృత ఆందోళనలకు సిద్ధంగా ఉన్నట్లు హెచ్చరించారు.

# మట్టిలో మెరిసిన మాణిక్యం..కృత్తిక..



ప్రజావినికిడి,(మీర్పేట్): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన సిద్దాల లావణ్య, బీరప్పల కుమార్తె కృత్తిక గ్రూప్-1పరీక్షలో ఐదవ ర్యాంకు సాధించి తన ప్రతిభను నిరూపించుకుంది.ఆమె విజయాన్ని గౌరవిస్తూ మహేశ్వరం ఎమ్మెల్యే,మాజీ మంత్రివర్యులు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి శాలువాతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,మట్టిలో మెరిసిన మాణిక్యం లాంటి కృత్తిక, కష్టానికి లభించే ఫలితానికి ప్రతీక..ఆమె భవిష్యత్తులో ఉన్నతమైన పదవిని చేపట్టబోతుండటం గర్వకారణం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు నాయకులు, ప్రముఖులు పాల్గొని కృత్తికను అభినందించారు.

# రాష్ట్రంలోని పేద ప్రజల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట..

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..**

ప్రజావినికిడి,(శంషాబాద్): శంషాబాద్ మున్సిపల్ పరిధిలో శ్రీశైలం కు చెందిన రేషన్ షాప్ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ఆహార భద్రత కార్డు ఉన్న లబ్ధిదారులకు రాజేంద్రనగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ప్రారంభించి పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,మన తెలంగాణ రాష్ట్రంలో ఈ ఉగాది పండుగ చరిత్ర పుటలో నిలిచిపోతుందని అన్నారు దారిద్రరేఖకు దిగువన ఉన్న పేదలకు ఆహార భద్రత కల్పించాలన్న సంకల్పంతో మన సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ అమల్లోకి తెచ్చారు అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్ నార్సింగ్ మార్కెట్ కమిటీమాజీ చైర్మన్ వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు గణేష్ గుప్తా,మాజీ కౌన్సిలర్లు మేకల వెంకటేష్ మురళి తాజ్ బాబా,కోఆప్షన్ సభ్యులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# రౌడీ షీటర్ లు సత్ప్రవర్తనతో మెలగాలి..

**జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు..**




**ప్రజావినికిడి,(మంచిర్యాల):ఏప్రిల్ 1:** మంచిర్యాల జిల్లా లోని జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జైపూర్ పోలీస్ స్టేషన్ నందు శ్రీరాంపూర్ సర్కిల్ పరిధిలోగల రౌడీషీటర్లందరినీ పిలిపించి సత్ప్రవర్తనతో మెలగాలని,ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొనకూడదని, ఎటువంటి కేసుల్లోనైనా ఇన్వాల్వ్ అయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని రౌడీ షీటర్ లకు కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపి వెంకటేశ్వర్లు , శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్, జైపూర్ ఎస్ ఐ శ్రీధర్,భీమారం ఎస్సై శ్వేత లు పాల్గొన్నారు.

# రేషన్ షాపులో ఉచిత సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు..



ప్రజావినికిడి,(మందమర్రి):ఏప్రిల్ 01:కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ షాపులలో ఉచిత సన్న బియ్యం పథకాన్ని కాంగ్రెస్ నాయకులు మంగళవారం పట్టణంలోని అంగడి బజార్ ఏరియాలో ప్రారంభించారు.ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొతుకు సుదర్శన్, పట్టణ అధ్యక్షుడు ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ,దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని సీఎం రేవంత్ రెడ్డి కి తెలంగాణ ప్రజలంతా రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఎంతోమంది సీఎంలు వచ్చి పోయారు కానీ ఏ సీఎం కూడా సన్నబియ్యం ఇవ్వలేదని,ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి ఉగాది నుండి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తామని చెప్పి మాట నిలుపుకున్నారని,ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు,పుల్లూరి లక్ష్మణ్, గడ్డం రజిని, మంకు రమేష్, నెరవేట్ల శ్రీనివాస్,మంద తిరుమల్ రెడ్డి, ఎండి. సుకూర్,జమీల్, రాజు,రాచర్ల రవి,బుర్ర ఆంజనేయులు, సోతుకు ఉదయ్,సట్ల సంతోష్,రాచర్ల గణేష్, రాయబారపు కిరణ్, తిరుపతి,బండి శంకర్, వీరన్న,నరసయ్య రావుల శ్రీనివాస్, రాజయ్య లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే పథకం..

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి..



**ప్రజావినికిడి,(నల్గొండ):**
సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని,చరిత్రలో నిలిచిపోయే పథకమని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం పంపిణీలో భాగంగా మంగళవారం ఆయన నల్గొండ జిల్లా,కనగల్ మండలం,జి.ఎడవల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నాలుగు కోట్ల 63 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ,పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు.

గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులలో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు.

3 కోట్ల పది లక్షల మందికి సన్నబియ్యాన్ని ఇవ్వనున్నామని తెలిపారు.5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు.కనగల్ మండలంలో 20 ఏండ్ల కింద ఒక్కొక్కటి లక్ష రూపాయలతో తాను 500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని ,ఇప్పుడు మళ్లీ ఐదు లక్షలతో ఇల్లు కట్టిస్తామని చెప్పారు.ఉచిత బస్సు, రైతు బీమా,రైతు భరోసా,ఎల్పిజి కనెక్షన్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు.ఉచిత బస్సు సౌకర్యం కోసం ఇప్పటివరకు 4000 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.

గత ప్రభుత్వం దక్షిణ తెలంగాణను ఎండబెట్టి ఆంధ్రకు నీళ్లు తీసుకెళ్లిందని, ఎస్ఎల్బిసిని పట్టించుకోలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4518 కోట్లు బడ్జెట్లో కేటాయించామని, ఎస్ఎల్బీసీ టన్నెల్ మిషన్ చెడిపోతే అమెరికా నుండి తెప్పించి బాగు చేయించి పనులు మొదలుపెట్టినప్పటికీ దురదృష్టవశాత్తు అటు వైపు నుండి టన్నెల్ కూలిపోవడం వల్ల పనులు ఆగిపోయాయని, సంవత్సరంలోగా టన్నెల్ పూర్తి చేస్తామని తెలిపారు.కనగల్ మండలంలో 80 కోట్ల రూపాయలతో రోడ్ల పనులు చేపట్టడం జరిగిందని,అన్ని గ్రామాలలో డ్రైన్లు, రోడ్లు వేయి స్తున్నామని,ప్రతి గ్రామంలో డ్రైన్లు వేశాకే రోడ్లు వేస్తున్నామని చెప్పారు.జి ఎడవెల్లి చెరువు అలుగు గండి మరమ్మతుకు కోటి 30 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తామని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం అనే మరో అద్భుత పథకం తీసుకువచ్చిందని,ఈ పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉందని,అందువలన నిరుద్యోగ యువతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తమ ప్రభుత్వం 50 వేల ఉద్యోగాలను ఇప్పటివరకు భర్తీ చేసిందని,ఇందిరమ్మ ఇండ్ల కు పేదలను గుర్తించాలని ఆయన కోరారు.కనగల్ ఆసుపత్రిని అభివృద్ధి చేయడం జరిగిందని,పిల్లల్ని బాగా చదివించాలని, ఆరోగ్యంగా ఉండాలని, ఎడవల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈనెల 7న బక్కతాయికుంట, నర్సింగ్ బట్ల లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకు స్థాపన చేస్తున్నామని ఆయన తెలిపారు.

సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా రేషన్ కార్డుదారులు, రెసిడెన్షియల్ పాఠశాలలు, పాఠశాల,హాస్టల్ విద్యార్థులు,అందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు రైతులు సన్నధాన్యాన్ని ఎక్కువగా పండించాలని, రాష్ట్రప్రభుత్వం సన్నధాన్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా గ్రేడ్ ఏ ధాన్యాన్ని 2320 రూపాయలు క్వింటాలకు చెల్లించి కొంటున్నదని,అలాగే 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని తెలిపారు.సన్న బియ్యం ఉత్పాదన తక్కువగా ఉన్నప్పటికీ రైతులు సన్న ధాన్యం ఎక్కువగా పండించినప్పుడే సన్న బియ్యం పంపిణీకి అవకాశం ఉంటుందని తెలిపారు.సన్న బియ్యం వల్ల వివిధ రకాల లాభాలు ఉన్నాయని,బ్లడ్ షుగర్ లెవెల్స్ నార్మల్ స్థాయికి తీసుకురావచ్చని, అలాగే సులభంగా జీర్ణం అయ్యేందుకు సన్న బియ్యం ఉపయోగపడతాయని చెప్పారు.అంతకుముందు మంత్రి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అంతేకాక 28






లక్షల రూపాయలతో నిర్మించనున్న మూడు సిసి రోడ్లపనులకు, 3 కోట్ల45 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 7 నూతన గ్రామీణ రహదారుల పనులకు, 70 లక్షల రూపాయలతో చేపట్టే ఒక రోడ్డు నిర్వహన పనులకు,మరో 20 లక్షల రూపాయల వ్యయంతో డిఎంఎఫ్టీ కింద చేపట్టనున్న ఒక పనికి శంకుస్థాపన చేశారు.అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్,అనూప్ రెడ్డి, నల్గొండ ఆర్డీవోవై. అశోక్ రెడ్డి,ఇన్చార్జ్ డి ఎస్ ఓ హరీష్ , డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి,డిసిఓ పత్యా నాయక్, పంచాయతీరాజ్ ఈ ఈ గిరిధర్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సన్నబియ్యం పథకం

## ప్రారంభించిన కార్పొరేటర్ పవన్ కుమార్..



ప్రజావినికిడి,(కొత్తపేట):
మంగళవారం రోజు శివగంగా కాలనీలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రేషన్ షాప్ లో సన్నబియ్యం పథకం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.అనంతరం వారి చేతుల 5 కేజీల ఉచిత రేషన్ సన్నబియ్యం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ పవన్ కుమార్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇంకో ఆరు సంవత్సరాలు ఉచిత బియ్యం అందించనుందని తెలియజేశారు,కేంద్ర ప్రభుత్వం 40 రూపాయలు భరిస్తుందని,రాష్ట్ర ప్రభుత్వం 10 రూపాయలు ఖర్చు చేస్తోందని అన్నారు. ప్రజలకు మంచి ఆహారం అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం 5 కేజీల సన్న బియ్యం ప్రారంభిస్తున్నందుకు వారు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు లక్మి పతి గౌడ్,పెంట రెడ్డి, యాదగిరి,నాయకులు తోట మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేసిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..



ప్రజావినికిడి,(మహేశ్వరం):
గత కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఎర్రమేకల. పద్మమ్మ నగరంలోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నరు,వారికి ఆర్థిక పరమైన ఇబ్బందుల దృష్ట్యా నేనున్నానంటూ మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి చొరవతీసుకుని రూ"2,00,000/- ఎల్ఓసి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,భవిష్యత్తులో కూడా ఏ అవసరం వచ్చిన నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ ధైర్యం చెప్పారు..వారికి ధన్యవాదాలు తెలిపిన ఎల్ఓసి లబ్దిదారు పద్మమ్మ భర్త పర్వతాలు కార్యక్రమంలో మహేశ్వరం బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దుడ్డు క్రిష్ణ యాదవ్ మండల యూత్ ప్రెసిడెంట్ దయాలు శ్రీను మిద్దింటి సురేష్ తెల్జీరి.శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జైపూర్ మండలంలో మంచిర్యాల కలెక్టర్ ఆకస్మిక పర్యటన..




**ప్రజావినికిడి,(మంచిర్యాల):ఏప్రిల్ 1,**
మంచిర్యాల జిల్లా కలెక్టర్ మంగళవారం రోజున జైపూర్ మండలమును ఆకస్మికంగా సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టుచున్న రాజీవ్ యువ వికాసం పథకం- 2025 లో భాగంగా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆఫ్ లైన్ ధరఖాస్తుల స్వీకరణ కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల లబ్ధిదారులు ఇట్టి అవకాశం ను ఉపయోగించుకొని దరఖాస్తు దారుల ఆఫ్ లైన్ ధరఖాస్తుల ను ఎంపిడిఓ కార్యాలయంలో ఏప్రిల్ 14 వరకు సమర్పించ వచ్చునని తెలియజేశారు. దరఖాస్తుల సమర్పణకు వచ్చిన అభ్యర్థుల నుండి ప్రతీరోజూ అప్లికేషన్లు స్వీకరించాలని, ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని,ఎల్ ఆర్ ఎస్ పేమెంట్ చెల్లింపుదారులకు అవగాహన కల్పించాలని ఎంపిడిఓ సత్యనారాయణ, ఎంపీఓ బాపు రావు ల ను ఆదేశించారు.ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం కోసం వచ్చిన దరఖాస్తు దారుల నుండి దరఖాస్తు ఫారంలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జైపూర్ ఎంపిడిఓ జి. సత్యనారాయణ, జైపూర్ ఎంపీఓ శ్రీపతి బాపు రావు,ఎ పి ఓ బాలయ్య ,జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, కంప్యూటర్ ఆపరేటర్లు, దరఖాస్తు దారులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి యాదయ్యని వారి కుటుంబ సభ్యులను పరమార్శించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం తొమ్మిది రేకుల మాజీ ఎంపిటిసి యాదయ్య తల్లి నాగిళ్ల లక్ష్మమ్మ ఇటీవల కాలంలో మరణించిన కారణంగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి యాదయ్య ని వారి కుంటుంబ సభ్యులను పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందచేశారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి తో పాటు కేశంపేట మాజీ వైస్ ఎంపీపీ సురేందర్, తోమ్మిదిరేకుల మాజీ సర్పంచ్ బాల్ రాజ్ గౌడ్,కేశంపేట మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,పాపిరెడ్డి గూడా మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి,కాకునూరు మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి,నాయకులు నాగిళ్ళ వెంకటేష్, విల్లెజ్ ప్రెసిడెంట్ నర్సిమా తదితరులు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఫైజాన్,ఆంజనేయులు,నరేందర్ రెడ్డి,యాదగిరి, భాస్కర్,క్రిష్ణ, మంగలి క్రిష్ణ, కావాలి రాములు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థను కూని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...

**నియంత పాలన వ్యవహరిస్తే ఖబర్ధార్...**

**రాష్ట్ర వ్యాప్తంగా అరెస్ట్ చేసిన మా నాయకులను వెంటనే విడుదల చెయ్యాలి..**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..**

**హెచ్ సి యు 400 ఎకరాల భూములను వేలం వేయడాన్ని వ్యతిరేకించిన శ్రీవర్ధన్ రెడ్డి...**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్ సి యు 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేయడాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో తొమ్మిదవ నిజాం పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు.గతంలో అనేక సార్లు ప్రభుత్వం భూ వేలాలను ప్రత్యక్షంగా వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఏ కారణం చేత యూనివర్సిటీ భూములను వేలం వేస్తున్నారని విమర్శించారు.దేవాలయాల లాంటి విద్యా సంస్థలను అభివృద్ధి చేయడం కాకుండా,వేలం వేస్తూ విద్యా వ్యవస్థను కూని చేస్తున్నారని అన్నారు.యూనివర్సిటీ భూములను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్న విద్యార్థులపై రేవంత్ రెడ్డి పోలీసులను పెట్టి అరెస్ట్ లు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.అసెంబ్లీ సాక్షిగా శ్రీధర్ బాబు గారు యూనివర్సిటీ లో ఒక్క ఇంచ్ కూడా అమ్మమని చెప్పిన వెంటనే రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకోవడం వెనక సాంకేతమేమిటని ప్రశ్నించారు.వెంటనే యూనివర్సిటీ భూ వేలాన్ని ఆపి వేయాలని లేదంటే బిజెపి నాయకత్వం,ప్రజలను చైతన్యం చేసి యూనివర్సిటీ భూములను కాపాడుకునేందుకు అనేక నిరసన ఉద్యమాలు చేపడుతుందని అన్నారు.అదేవిదంగా రాష్ట్ర వ్యాప్తంగా అరెస్ట్ చేసిన మా నాయకులను వెంటనే విడుదల చేయాలని అన్నారు.

## ధర్మ ప్రచారం సాంస్కృతిక పరిరక్షణలో వైశ్య యూత్ అసోసియేషన్ సభ్యుల సేవలు అభినందనీయం..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
తెలుగు నూతన సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తపేట అష్టలక్ష్మి ఆలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు దండు రాజు,గౌరవ అతిథిగా అష్టలక్ష్మి ఆలయ చైర్మన్ సురేష్ కుమార్ సోమ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ధర్మ ప్రచారం సాంస్కృతిక పరిరక్షణ,వైదిక విజ్ఞానాన్ని,సనాతన సాంప్రదాయాలను భావి తరాలకు అందించాలనే కాంక్షతో కృషి చేస్తున్న హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ పంచాంగం యొక్క గొప్ప ప్రారంభోత్సవం సాంప్రదాయ వైబ్‌లతో మరియు సభ్యులకు దర్శనం,తరువాత ప్రసాద వితారణ జరిగింది.ఈ కార్యక్రమంలో హైదరాబాదు వైశ్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు దేవేందర్ సముద్రాల,ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ దైత,కోశాధికారి బాల వంశీకృష్ణ జిల్లా, హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ 2024-2025 అధ్యక్షులు నరేష్ గుప్త మాడిశెట్టి, ప్రధాన కార్యదర్శి నాగార్జున అలగెందుల,కోశాధికారి ఉదయ్ భాస్కర్ సరాబు,ప్రాజెక్టు అడ్వైజర్స్ శరత్ చంద్ర బొగ్గారపు,అరవింద్ గుడిశెట్టి,వెంకటేష్ శేరి ప్రాజెక్టు చైర్మన్స్ వినీత్ ఉప్పల,విష్ణు నార్ల,సందీప్ చొక్కారపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్స్ సంతోష్ సముద్రాల,సందీప్ మోటూరి,శివకృష్ణ పంపాటి,ప్రశాంత్ నాగుబండి,నరేష్ గట్టు వీరితో పాటు నల్ల సంతోష్ కుమార్,భాశెట్టి శ్రీనివాస్,వరుణ్ బొగ్గారపు,సెక్రటరీ వంశీకృష్ణ సరబ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్బంధాలతో ప్రజా పోరాటాలను ఆపలేరు.

### బీజేపీ కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి.

**గతంలో బీఆర్ఎస్ చేసిన తప్పిదాలే కాంగ్రెస్ చేస్తుంది. హెచ్ సి యూ భూములు ముమ్మాటికీ యూనివర్సిటీవే**

**హెచ్ సి యూ విద్యార్థుల పోరాటానికి బీజేపీ సంపూర్ణ మద్దతు.**




ప్రజావినికిడి,(కొందుర్గు):
గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని బిజెపి మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అన్నారు.సంపదను సృష్టించడం అంటే ప్రభుత్వ భూములను అమ్మడమేనా అన్నారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకీ చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం లాక్కోవడానికి ప్రయత్నం చేయడం హేయమైన చర్య అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తున్న యూనివర్సిటీ భూములను లాక్కొని తమ అనుయాయులకు కట్టబెట్టాలని చూస్తున్న ప్రభుత్వ దుర్మార్గపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. యూనివర్సిటీ భూములను రక్షించేందుకు విద్యార్థులు చేస్తున్న పోరాటాలకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. అక్రమంగా బిజెపి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడం దుర్మార్గపు చర్య అన్నారు.అరెస్ట్ అయిన వారిలో బిజెపి మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మయ్య గౌడ్, శివారెడ్డి,బోయ శంకర్, ఈసరి సత్యనారాయణ, కొమరబండ శ్రీశైలం, సున్నాల అంజయ్య, కారుకొండ సుధాకర్, ఈసరి లింగం,బోయ వీరయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర యాదవ్ జేఏసీ ఆధ్వర్యంలో భారీగా చేరికలు..



ప్రజావినికిడి, (హైదరాబాద్):తెలంగాణ యాదవ్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గంగనబోయిన పవన్ యాదవ్,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రయాణి సునీల్ యాదవ్, సవదమోని గిరి యాదవ్ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ నియోజకవర్గ డివిజన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులను నియమించారు.ఈ సందర్భంగా పవన్ యాదవ్ మాట్లాడుతూ,రాష్ట్రంలోని యాదవులంతా కలసి కట్టుగా ఉండాలని హితవు పలికారు. అన్ని రంగాలలో యాదవులు ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ యాదవ్ రాష్ట్ర జేఏసీ పవన్ యాదవ్ నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులను శాలువాలతో సత్కరించి నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆవుల శ్రీకాంత్ యాదవ్, గుండ్ల సంపత్ యాదవ్,కడారి శివ యాదవ్,సవదమోని అజేయ్ యాదవ్, జంగా శ్రీకాంత్ యాదవ్,కోట్ల సత్యం,కోట్ల నరేష్, గుడికి సాయి కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# నూతన మకోన్స్ డే కేర్ స్కూల్ ను ప్రారంభించిన

## జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి..!!





**ప్రజావినికిడి,(హయత్ నగర్):** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ కోలన్ శివారెడ్డి నగర్ కాలనీ లోని నూతనంగా ఏర్పాటు చేసిన మాకూన్స్ డే కేర్, ప్రీ-స్కూల్ ను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి, స్థానిక కాలనీ సంక్షేమ సభ్యులు వివిధ ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, చిన్నపిల్లలకు ముందుగా స్కూల్ లోకి వెళ్లే అలవాటును నేర్పించేందుకు డే కేర్,ప్రీ స్కూల్స్ ను ఏర్పాటు చేయడం మరియు వచ్చిన పిల్లలను కేర్ తీసుకోవడం ఎంతో కష్టమైనప్పటికీ ఎంత ఓపికగా నిర్వహిస్తుంటారు.అని అన్నారు. చిన్న పిల్లలకు సంబంధించిన ఆట వస్తువులు మరియు ఏర్పాటు చేసిన ప్రీస్కూల్లో ఆహ్లాదకరమైన క్లాస్ రూములను ఏర్పాటు చేశారని అదేవిధంగా మా డివిజన్ పరిధిలో ప్రీస్కూల్ ను ఏర్పాటు చేసినందుకు యజమాన్యం లక్ష్మీ ప్రసన్న గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,కుంట్లూర్ గ్రామ వార్డ్ కౌన్సిలర్లు మరయు బిజెపి డివిజన్ అధ్యక్షులు మునగాల హరీష్ రెడ్డి, కొండల్ రెడ్డి మరయు బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను కూని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...



**నియంత పాలన వ్యవహరిస్తే ఖభర్ధార్...**

**రాష్ట్ర వ్యాప్తంగా అరెస్ట్ చేసిన మా నాయకులను వెంటనే విడుదల చెయ్యాలి..**

**రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి సెక్రెటరీ కేశిరెడ్డి పద్మా రెడ్డి..**

**హెచ్ సి యూ 400 ఎకరాల భూములను వేలం వేయడాన్ని వ్యతిరేకించిన పద్మా రెడ్డి..**

ప్రజావినికిడి,(నాగోల్):హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్ సి యూ 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేయడాన్ని రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి సెక్రెటరీ కేశిరెడ్డి పద్మా రెడ్డి.. తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో తొమ్మిదవ నిజాం పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు.గతంలో అనేక సార్లు ప్రభుత్వం భూ వేలాలను ప్రత్యక్షంగా వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఏ కారణం చేత యూనివర్సిటీ భూములను వేలం వేస్తున్నారని విమర్శించారు.దేవాలయాల లాంటి విద్యా సంస్థలను అభివృద్ధి చేయడం కాకుండా,వేలం వేస్తూ విద్యా వ్యవస్థను కూని చేస్తున్నారని అన్నారు.యూనివర్సిటీ భూములను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్న విద్యార్థులపై రేవంత్ రెడ్డి పోలీసులను పెట్టి అరెస్ట్ లు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.అసెంబ్లీ సాక్షిగా శ్రీధర్ బాబు,యూనివర్సిటీ లో ఒక్క ఇంచ్ కూడా అమ్మమని చెప్పిన వెంటనే రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకోవడం వెనక సాంకేతమేమిటని ప్రశ్నించారు.వెంటనే యూనివర్సిటీ భూ వేలాన్ని ఆపి వేయాలని లేదంటే బిజెపి నాయకత్వం,ప్రజలను చైతన్యం చేసి యూనివర్సిటీ భూములను కాపాడుకునేందుకు అనేక నిరసన ఉద్యమాలు చేపడుతుందని అన్నారు.
అదేవిదంగా రాష్ట్ర వ్యాప్తంగా అరెస్ట్ చేసిన మా నాయకులను వెంటనే విడుదల చేయాలని ఆమె అన్నారు.

# ఆల్ ఫ్రీ స్కీమ్ లతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్

**తెరాస అప్పులు చేసింది.కాంగ్రెస్ భూములు అమ్ముతోంది!**

**ప్రభుత్వ భూములు అమ్మితే భవిష్యత్ తరాలకు ఏం మిగులుతుంది?**

**హెచ్ సి యూ 400 ఎకరాల భూమి అమ్మకం పై ప్రభుత్వంపునరాలోచించాలి..**

**భారతీయ జనతా పార్టీ కేశంపేట మండల శాఖ...**



ప్రజావినికిడి,(కేశంపేట్):
తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసిన తెరాస,ఇప్పుడు ఆ అప్పులను తీర్చలేక ప్రభుత్వ భూములను అమ్మే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. (%ఎజఖ%) 400 ఎకరాల భూమి అమ్మకం ఇందుకు తాజా ఉదాహరణ. సిగ్గులేకుండా ప్రభుత్వ భూములను అమ్ముతూ ప్రశ్నించే గొంతుకలను అరెస్టు చేయడం బాధాకరం అందులో కేశంపేట బీజేపీ కార్యకర్తలను ఇండ్ల దగ్గర అరెస్టు చేయడం జరిగింది.ఈ సందర్భంగా రొల్లు రఘురాం గౌడ్, మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాగైనా గెలవాలని ఫ్రీ ఫ్రీ ఫ్రీ ఫ్రీ స్కీమ్ లు పెట్టి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు వారి నిజ స్వరూపం బయట పెట్టుకుంది.వారు ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలకు ప్రభుత్వ భూములను తెగనమ్మి భవిష్యత్ తరాలకు అంధకారం మిగిల్చనున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం.
తెరాస ప్రభుత్వం పదేళ్ల పాలనతో పాటు వేల కోట్ల రూపాయల అప్పులు చేసింది. కానీ,అవి అభివృద్ధికి కాకుండా అవినీతి, అక్రమ ఖర్చులకు దారి తీశాయి.ఇప్పుడు ఆ అప్పుల భారం తట్టుకోలేక,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ భూములను అమ్ముతూ ప్రజలను మోసం చేస్తోంది. ప్రజల ఆస్తులను తాకట్టుపెట్టి, భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే కుట్ర జరుగుతోంది. అని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఇది కేవలం విద్యార్థుల సమస్య మాత్రమే కాదు,తెలంగాణ భవిష్యత్తును కాపాడుకోవాల్సిన సమయం వచ్చింది. తెలంగాణ ప్రజలు మేల్కొనాలి! తెలంగాణ ప్రజల ఆస్తులను అమ్మే కుట్రను తక్షణమే నిలిపివేయాలని బీజేపీ కేశంపేట డిమాండ్ చేస్తోంది.ప్రజల హక్కులను, భవిష్యత్తును కాపాడుకోవడానికి అన్ని విధాలుగా పోరాటం చేయనున్నట్లు హెచ్చరిస్తోంది.మంగళవారం రోజు అరెస్ట్ అయినవారు పసుల నరసింహా యాదవ్, కంచుకోట మహేష్, కంచుకోట నర్సింలు, తట్టేపల్లి నరసింహా, లెంక పోతుల విఠల్ గౌడ్,పాలది శ్రీనివాస్ గుప్త,మల్తుమ్మర్ శివాజీ,పాండు రంగా రెడ్డి,కరెడ్ల నరేందర్ రెడ్డి,వేంకటేశ్వర జి,కుమారస్వామి గుప్త,రమేష్ గౌడ్, జెట్టూరి గోపాల్ రెడ్డి,సామ శంకర్ రెడ్డి, గోగికర్ నర్సింగ్, పగిడిపాళ కోటి, కర్నాటి వినోద్ గౌడ్, లను అక్రమంగా అరెస్ట్ చెయ్యడం జరిగింది.

# హెచ్ సి యు భూముల వేలంను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆపివేయాలి...

**భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర కార్యదర్శి ప్యాట అశోక్.. హెచ్ సి యు ధర్నా నిర్వహించిన తెలంగాణా బీజేవైఎం...**





**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్ సి యు 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేయడాన్ని నిరసిస్తూ మంగళవారం రోజు బీజేవైఎం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టిన యువమోర్చ నాయకులను హైదరాబాద్ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి,నార్సింగి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా ప్యాట అశోక్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మడాన్ని వ్యతిరేకించిన బీజేవైఎం నాయకులను కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.యువమోర్చ నాయకుల అరెస్ట్ లతో ఉద్యమన్ని ఆపలేరని అన్నారు.యూనివర్సిటీ ప్రాంగణంలో బీజేవైఎం కార్యకర్తలపై పోలుసులు లాటితో జులుం చేయడం సిగ్గు చేటని అన్నారు.గతంలో రాష్ట్ర ప్రభుత్వం భూ వేలాలను విమర్శించిన రేవంత్ రెడ్డి నేడు యూనివర్సిటీ భూములను వేలం వేయడం ఎంత వరకు న్యాయం...? అని ప్రశ్నించారు.విద్యా వ్యవస్థ ను అభివృద్ధి చేయడం మానేసి,బ్రష్టు పట్టిస్తూ,విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టేందుకే రేవంత్ సర్కార్ చేస్తున్న కుట్ర అని అన్నారు.అదేవిదంగా యూనివర్సిటీ భూములను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్న విద్యార్థులపై పోలీసులతో అక్రమంగా అరెస్ట్ లు చేయిస్తు నాన్బెయిల్ కేసులు పెట్టడం సరికాదని అన్నారు.యూనివర్సిటీ భూముల వేలం ఆపివేయకపోతే రాష్ట్రం లోని యువమోర్చ నాయకులు నిరసన ఉద్యమాలు చేపడుతూనే ఉంటారని,కేసులు బెదిరింపులతో బిజెపి ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు.రేవంత్ సర్కార్ యూనివర్సిటీ లోని అడవి ప్రాంతాన్ని తొలగిస్తూ మూగ జీవాల ఉసురు పోసుకుంటుందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా నాన్ బెయిల్ కేసులతో జైల్లలో పెట్టిన విద్యార్థులను,యువమోర్చ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

# సన్న బియ్యం పథకానికి ఎంతో ఆదరణ

## :కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
హస్తినాపురం డివిజన్ లోరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సన్న బియ్యం పథకానికి ఎంతో ఆదరణ లభిస్తుందని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు.డివిజన్ పరిధిలోని రాజీవ్ శెట్టి నగర్ నందనవనంలో చౌక ధరల దుకాణం వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పేద మధ్యతరగతి ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు దేరంగుల కృష్ణ గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మమతా మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దెంది శశిధర్ రెడ్డి..**

**పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ ఉగాది కానుక సన్న బియ్యం..**



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):ఏప్రిల్ 1
పేద ప్రజల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దెంది శశిధర్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మొదలు పెట్టిన సన్న బియ్యం పతకం మంగళవారం రోజు ఎల్బీ నగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దెంది శశిధర్ రెడ్డి మొదలుపెట్టి డివిజన్ ప్రజలు అందజేయడం జరిగింది.ప్రతి రేషన్ కార్డు పై ఆరు కిలోల సన్న బియ్యం ఇవ్వనున్నారు.అని కుటుంబంలోఎంతమంది ఉంటే అంత మందికి ఆరు కిలోలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా పాలన ప్రభుత్వం లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఉగాది కానుక సన్న బియ్యం పథకాన్ని ఏప్రిల్ మొదటి తారీకు నుండి ప్రారంభించడం జరిగిందని అన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ లో 400ఎకరాల భూముల అమ్మకాన్ని బీజేపీ అడ్డుకుంటుంది..

**ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండించిన**

**బిజెపి నాయకులు అందే బాబయ్య, కక్కునూరి వెంకటేష్ గుప్తా..**






ప్రజావినికిడి,(షాద్ నగర్): మంగళవారం రోజు మొగిలిగిద్ద గ్రామంలోని మా స్వగృహంలో షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పోలీసులు అక్రమం గా ముందస్తు అరెస్టు, అలాగే బీజేపీ ఇంచార్జి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య ను షాదనగర్ లో వారి స్వగృహంలో ముందస్తు అరెస్ట్ బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఉద్యమం చేస్తానన్న భయంతో ముందస్తు చేశారని,సెంట్రల్ యూనివర్సిటీ లో 400 ఎకరాల భూమిని అమ్మకానికి బిజెపి వ్యతిరేకస్తుందని ఇలా ముందస్తు అరెస్టు చేయడం వల్ల బిజెపి ఉద్యమం ఆపలేరని కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ పరిపాలన వలన రాష్ట్రం అప్పుల పాలు అవుతుందని కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు చేయలేని అసమర్ధ ప్రభుత్వం అని బిజెపి భూముల అమ్మకాని త్రీవంగా వ్యక్తులు వ్యతిరేకిస్తుందని చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించిన బిజెపి రాష్ట్ర వర్గ సభ్యులు అందే బాబయ్య బిజెపి సీనియర్ నాయకులు వెంకటేష్ గుప్తా హెచ్చరించినారు.

# దేశ వ్యాప్తంగా కుల గణన జరుగాలి.

**రాష్ట్ర అధ్యక్షులు జరిపిటి సత్యనారాయణ.ఎత్తరి అంతయ్య.**



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
దేశ వ్యాప్తంగా కుల గణనను జరుగాలని వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు జరిపిటి సత్యనారాయణ, ఎత్తరి అంతయ్య అన్నారు.బీసీల పోరు గర్జనకు నేడు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే మహా ధర్నాకు వేలాది మంది వడ్డెర సంఘం నేతలు, నాయకులు, కార్యకర్తలు,అఖిల పక్ష నేతలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా జరిపిటి సత్యనారాయణ, ఎత్తరి అంతయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లను అమలు చేసిన సంగతి విధితమే.కాని రాజ్యసభలో బిల్లును ప్రవేశ పెట్టి చట్ట సభలో చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో శాసన సభలో ఆమోదం ముద్ర చేసినట్టు కేంద్రంలో కూడా అమలు చేయాలని ఆకాంక్షించారు.ఢిల్లీ బయలు దేరిన వారిలో వడ్డెర సంఘం లక్ష్యసాధన రాష్ట్ర అధ్యక్షుడు జరిపిటి సత్యనారాయణ రాజు, వడ్డెర సంఘం తెలంగాణ (గన్నుదెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తరి అంతయ్య వడ్డెర సంఘం ముఖ్య సలహాదారుడు డాక్టర్ ఓర్సు కృష్ణయ్య, హైదరాబాద్ నగర అధ్యక్షుడు మక్కాలి పెంటేశ్,వల్లపు లక్ష్మీనారాయణ, శివరాత్రి అంజయ్య, పల్లపు గణేష్, డి.అనంతరావు, మోహన్ కుమార్, శాంత కుమార్,వెంకట కృష్ణ,బాలరాజు, బాలకృష్ణ తదితర నాయకులు బయలు దేరారు.

# దమ్ముంటే నా సినిమా బ్యాన్ చేయండి : నాగవంశీ

టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగవంశీ నిర్మాణంలో వచ్చిన తాజా చిత్రం మ్యాడ్ స్క్వేర్. సూపర్ హిట్ చిత్రం మ్యాడ్ సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం ఉగాది కానుకగా మార్చి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ మూవీ టికెట్ రేట్లు ఎక్కువగా ఉన్నాయని.. సినిమా బాగాలేకున్న మేకర్స్ ఫేక్ కలెక్షన్ల్ చూపిస్తున్నారని కామెంట్లు వస్తున్న విషయం తెలిసిందే. పలు వెబ్‌సైట్‌లలో ఈ సినిమాకు నెగిటివ్ రివ్యూలు వచ్చాయి. దీంతో తాజాగా ప్రెస్ మీట్ పెట్టిన నాగవంశీ.. మీడియా జర్నలిస్ట్‌లతో పాటు రివ్యూలు ఇచ్చే పలు వెబ్‌సైట్‌లపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆ సినిమాకు తక్కువ కలెక్షన్లు వచ్చాయని అంటున్నారు. వారికి నేను సమాధానం చెప్పాలి అనుకుంటున్నా. ఎవరికి తక్కువ కలెక్షన్లు వచ్చాయి అనిపిస్తుందో నా దగ్గరికి రండి వారికి అసలు కలెక్షన్లు చూపిస్తాను. ఇదేమైన పెద్ద హీరో సినిమానా కలెక్షన్లు రాకున్న బయట హౌస్‌ఫుల్ బోర్డ్ పెట్టడానికి.. నాకు అలాంటి అవసరం కూడా లేదు. సినిమా ఆడుతున్నప్పుడు.. ఎందుకు సపోర్ట్ చేయడం లేదు. ఎందుకు నెగిటివ్ రివ్యూలు రాస్తున్నారు. నా మీద అంత పగ ఉంటే దమ్ముంటే నా సినిమాలు బ్యాన్ చేసి చూపించండి. నా సినిమా ఆర్టికల్స్ రాయకండి. నా దగ్గర యాడ్ తీసుకోకండి. అప్పుడు నేను కూడా చూపిస్తాను నా సినిమాను ఎలా ప్రమోట్ చేసుకోవాలో అంటూ నాగవంశీ చెప్పుకోచ్చాడు.





# ఇండస్ట్రీలో అలాంటి వాళ్లకే అవకాశాలు

## : పాయల్ రాజ్ పుత్ ఆవేదన

ఆర్‌ఎక్స్100 సినిమాతో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చిన పాయల్ రాజ్ పుత్... ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించినా ఆశించిన స్థాయిలో గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. ఈ నేపథ్యంలోనే ఆమె చేసిన ట్వీట్ చర్చనీయాంశంగా మారింది. "నటులుగా కెరీర్ ప్రారంభించడం చాలా కష్టం. ప్రతిరోజూ ఏదో ఒక అనిశ్చితి వెంటాడుతూనే ఉంటుంది. బంధుప్రీతి, వివక్ష రాజ్యమేలుతున్న ఈ ప్రపంచంలో టాలెంట్ ఉన్నా నిరూపించుకోవడం కష్టంగా మారుతోంది" అని పాయల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇండస్ట్రీలో పేరున్న కుటుంబాల నుంచి వచ్చిన వారికే అవకాశాలు దక్కుతున్నాయని, టాలెంట్ ఉన్నా సరైన గుర్తింపు లభించడం లేదని ఆమె పరోక్షంగా వ్యాఖ్యానించింది. "ఆధిపత్య ధోరణులు ఎక్కువగా ఉండే ఈ (సినీ) ప్రపంచంలో నా శ్రమ, అంకితభావం నిజంగా ఫలితాన్నిస్తాయా అని ప్రశ్నించుకున్నప్పుడు... ఏమో అనే సందేహం కలుగుతుంది. బాగా పేరుప్రఖ్యాతులు కలిగిన ఇంటి పేర్లు కలిగిన వారికి, సమర్థులైన ఏజెంట్లు ఉన్నవారికి అవకాశాలు వెళ్లడాన్ని గమనించాను. నా ప్రతిభతో నేను ఇక్కడ నెగ్గుకురాగలనా అని ఆలోచిస్తుంటాను. అందుకే నటులుగా ఉండడం కంటే కఠినమైన కెరీర్ మరొకటి ఉండదేమో! ప్రతి రోజూ అనిశ్చితే! ఎందుకంటే ఇక్కడ బంధుప్రీతి, పక్షపాతం అనే అంశాలు ప్రతిభను తెరమరుగు చేస్తుంటాయి" అని పాయల్ రాజ్ పుత్ సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేసింది. కాగా, నెటిజన్లు పాయల్ రాజ్ పుత్ కు మద్దతు పలుకుతున్నారు. ఇండస్ట్రీలో ఎవరి అండ లేకుండా వచ్చిన నటీనటులు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి ఎన్నో అవరోధాలు ఎదుర్కొంటున్నారని, వారసులకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారని పలువురు నెటిజన్లు సైతం కామెంట్ చేస్తున్నారు. అయితే, పాయల్ చేసిన ఈ వ్యాఖ్యలపై కొందరు సినీ విశ్లేషకులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. టాలెంట్ ఉంటే ఎవరి అండ లేకున్నా రాణించవచ్చని, అవకాశాలు రావడం అనేది వ్యక్తిగత నైపుణ్యంపై ఆధారపడి ఉంటుందని వారు అంటున్నారు.

# శోభితకు బంపరాఫర్

## తమిళ దర్శకుడు సినిమాలో అవకాశం

అక్కినేని కోడలు, నటి శోభితా ధూళిపాళ్ల బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. పెళ్లికి ముందు బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ నాగచైతన్యతో పెళ్లి అనంతరం కొద్దిరోజులు సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మళ్లీ సినీ రంగంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది ఈ భామ. తమిళ ప్రముఖ దర్శకుడు పా.రంజిత్ ఒక సినిమాను తెరకెక్కించబోతుండగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా శోభితా ధూళిపాళ్లకు అవకాశం దక్కినట్లు తెలుస్తుంది. తమిళ అగ్ర దర్శకుడిలలో పా.రంజిత్ ఒక్కడు. అట్టకత్తి మద్రాస్, కబాలి, కాలా, సర్పాట్ట పరంబరై, తంగలాన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ని సంపాదించుకున్నాడు రంజిత్. అయితే తంగలాన్ తర్వాత రంజిత్ వెట్టువం అనే ఒక ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో దినేశ్ హీరోగా నటించబోతుండగా.. ఆర్య విలన్ పాత్రలో నటించనున్నాడు. అట్టకత్తి చిత్రం తరువాత వీరి కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. అయితే ఈ సినిమాలోనే శోభితా ధూళిపాళ్లను హీరోయిన్‌గా తీసుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే శోభితకు ఇది మంచి అవకాశం అని చెప్పవచ్చు.



# విడుదలైన నాలుగురోజుల్లోనే 200 కోట్లు వసూలు

## ఎంపరాన్-2 రికార్డు



ఒకవైపు వివాదాలను ఎదుర్కోంటునే మరోవైపు బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది మలయాళ చిత్రం ఎల్ 2 ఎంపురాన్ . మలయాళీ సూపర్ స్టార్, నటుడు మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటించగా.. మలయాళ నటుడు, దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. మంజు వారియర్ , టోవినో థామస్ కీలక పాత్రల్లో నటించారు. మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఒకవైపు పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతునే మరోవైపు వివాదాల్లో చిక్కుకుంది. గుజరాత్ గోద్రా అల్లర్లకు సంబంధించి ఒక వర్గాన్ని అవమానకరంగా చిత్రీకరించే విధంగా ఈ చిత్రంలో సన్నివేశాలు ఉన్నాయని విమర్శలు వచ్చాయి. దీంతో ఈ వివాదంపై సెన్సార్ బోర్డ్ 17 కట్స్ చెప్పడంతో పాటు మోహన్‌లాల్ కూడా క్షమాపణలు తెలిపాడు. అయితే ఎన్ని వివాదాలు వచ్చిన కలెక్షన్స్‌లో మాత్రం తగ్గట్లేదు ఈ చిత్రం. విడుదలైన కేవలం నాలుగు రోజుల్లోనే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.200 కోట్లకు పైగా వసుళ్లను రాబట్టింది. దీంతో నాలుగు రోజుల్లోనే రూ.200 కోట్ల రాబట్టిన తొలి మలయాళ చిత్రంగా ఎంపురాన్ రికార్డు నమోదు చేసింది. ఇప్పటివరకు ఈ రికార్డు 'మంజుమ్మల్ బాయ్స్' సినిమా పేరిట ఉండగా.. తాజాగా ఈ రికార్డును అధిగమించింది.

# ప్రభుత్వం విద్యను అమ్మకానికి పెట్టడం బాధాకరం

## : దర్శకుడు వేణు ఊడుగుల

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) పరిధిలోని 400 ఎకరాల భూముల్లో పర్యావరణ విధ్వంసానికి తెగబడుతున్న రేవంత్ ప్రభుత్వంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ విధ్వంసంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పలువురు రాజకీయ నాయకులు స్పందించారు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు. హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని నిరసన తెలుపుతున్నారు. ఇదిలావుంటే తాజాగా ఈ వివాదంపై విరాట పర్వం సినిమా దర్శకుడు వేణు ఊడుగుల స్పందించారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ.. విశ్వవిద్యాలయ భూమి ప్రస్తుతం ఉన్న విద్యార్థులతో పాటు భవిష్యత్ తరాలకు చెందినది మాత్రమే కానీ అత్యధిక ధరకు చెల్లించే వారికి కాదు. ఈ విషయం పక్కన పెట్టి ప్రభుత్వం విద్యనే అమ్మకానికి పెట్టింది. ఇది అభివృద్ధి కాదు, ఇది మన భవిష్యత్తును తాకట్టు పెట్టడం. విద్యను అందించడానికి ఉన్న స్థలలాను అక్రమంగా అమ్మేస్తుంటే ఈ అన్యాయాన్ని చూస్తూ ఉండలేము. ఈ భూ కబ్జా ఆపాలంటూ వేణు కోరారు.



# 'హిట్-3' నుంచి కొత్త పోస్టర్...

## ఊరమాస్ లుక్‌లో కిర్రాక్‌గా నాని

నేచురల్ స్టార్ నాని, డైరెక్టర్ శైలేశ్ కొలను కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. మే 1న ఈ చిత్రం విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్ మూవీపై అంచనాలను భారీగా పెంచేశాయి. తాజాగా ఈ సినిమాకి సంబంధించి సోషల్ మీడియా వేదికగా నాని మరో కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో చేతిలో స్టైలిష్‌గా గన్ పట్టుకుని సిగరెట్ కాలుస్తూ నాని ఊరమాస్ లుక్‌లో కిర్రాక్‌గా కనిపిస్తున్నాడు. ఈ పోస్టర్‌కు 'లోడెడ్ అండ్ కుక్‌డ్' అంటూ క్యాప్షన్ ఇచ్చి, మరో 30 రోజుల్లో హిట్-3 వస్తుందని పేర్కొన్నారు. ఇక ఈ సినిమాలో శైలేశ్ కొలను హీరో నానిని విభిన్నంగా చూపించబోతున్నారు. ఇప్పటికే కశ్మీర్ ప్రాంతంలో కీలక సన్నివేశాలు, యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరించారు. ఇందులో నాని పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ అర్జున్ సర్కార్ పాత్రలో కనిపించనున్నారు. నాని సొంత బ్యానర్ వాల్‌పోస్టర్ సినిమాతో కలిసి యునానిమస్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. 'కేజీఎఫ్' ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613